క్లుప్తంగా

కేజీబీవీలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

సిరిసిల్లకల్చరల్: జిల్లావ్యాప్తంగా పలు మండలాల్లో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఈనెల 22న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన సీట్ల భర్తీకి కౌన్సెలింగ్‌లో బోయినపల్లిలో 18(బైపీసీ), ఎంఎల్‌టీ 27, వేములవాడలో 20 (సీఈసీ), ఏఐఎంఎల్‌లో 25, ఇల్లంతకుంటలో ఎంపీసీ 25, బీపీసీ 4, రుద్రంగిలో ఎంపీసీ 5 వీర్నపల్లిలో ఎంపీసీ 20, బైపీసీ 1, తంగళ్లపల్లిలో సీఈసీ 5, గంభీరావుపేటలో సీఈసీ 15 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హతగల విద్యార్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో సంబంధిత ప్రత్యేకాధికారిని నేరుగా సంప్రదించాలన్నారు.

దాచారం స్కూల్ సందర్శన

ఇల్లంతకుంట: మండలంలోని దాచారం ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి వినోద్ తనిఖీ చేశారు. అనంతరం బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తెలంగాణ పండుగల ప్రాముఖ్యత విశిష్టత తెలుసుకోవాలని పేర్కొన్నారు. పాఠశాలలో సంఖ్యను డీఈవో పరిశీలించారు. విద్యార్థులు గోరింటాకు సంబరాలు జరుపుకున్నారు. డిప్యూటేషన్‌లో వేరే స్కూల్‌కు కేటాయించిన ఉపాధ్యాయుడిని తిరిగి పాఠశాలకు కేటాయించాలని కోరారు. ఎంపీడీవో వై శశికళ, విద్యాధికారి శ్రీనివాస్, పీఎస్ హెచ్‌ఎం బాలాగౌడ్, హెచ్‌ఎం రాణి, టి నరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అంజలి, ఉపాధ్యాయులు శీను, ఆనంద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ



ఎంఈవోను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు

వేములవాడరూరల్: వేములవాడ అర్బన్ మండల విద్యాధికారిగా బానాల సదానందం శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంఈవోగా పనిచేసిన బన్నాజీ వేములవాడ గర్ల్స్ హైస్కూల్ హెచ్‌ఎంగా వెళ్లగా ఆయన స్థానంలో కోనాయపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదానందం అర్బన్ మండల ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించా రు. ఈ సందర్భంగా ఆయనను ఉద్యోగులు, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో కత్తి జయలక్ష్మి, బూర సదానందం, తదితరులున్నారు.

పంటల పరిశీలన

వేములవాడరూరల్: పత్తిలో రసం పీల్చు పురుగుల నివారణకు రైతులు మందులు పిచికారీ చేయాలని మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ అన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధి శాత్రాజుపల్లిలో పత్తి, వరి పంటలను ఆయన పరిశీలించారు. వరి నారుమడిలో ఇనుపధాతు లోపం, కాండం తొలుచు పురుగు ఆశించడం లాంటివి గుర్తించినట్లు తెలిపారు. పత్తిలో రసం పీల్చు పురుగులు గమనించామని, నివారణకు ఎసిఫేట్ మందులను పిచికారీ చేయాలన్నారు. ఆయన వెంట వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, రైతులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ

సిరిసిల్ల అర్బన్ /ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని పెద్దూరు 8వ వార్డులో కాంగ్రెస్‌పార్టీ నాయకులు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలన్నారు. వాటిని సంరక్షించాలన్నారు. నాయకులు చెన్నమనేని కమలాకర్‌రావు, మాజీ సర్పంచ్ ర్యాకం రమేశ్, వార్డు ఇన్‌చార్జి రెడ్డిమల్ల సుమన్, సల్లూరి శంకర్, ఎల్లయ్య, శేఖర్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లిలోని జ్ఞానదీప్ స్కూల్‌లో వన మహోత్సవం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మిట్ట పల్లి లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ జీమోల్, ఏవో పద్మావతి తదితరులు పాల్గొన్నారు.
గంభీరావుపేట: వనమహోత్సవంలో భాగంగా మండలకేంద్రంలో అధికారులు ఇంటింటా మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈజీఎస్ అధికారులు మొక్కలను ఐకేపీ వీవోఏలకు అందించారు. వారు ఇంటింటికీ పంపిణీ చేయనున్నారు. ఎంపీడీవో రాజేందర్, ఎంపీవో అరుణ, వీవోఏలు పాల్గొన్నారు.

ఎడ్లబండిలో ఇసుక



వేములవాడ: పట్టణంలో ఇసుక అక్రమ రవాణాపై రెవెన్యూ, పోలీసు అధికారులు నిఘా పెట్టారు. దీంతో ప్రజలు ఇతర మార్గాలు వెతుకుతున్నారు. అందులో భాగంగా ఎడ్ల బండ్లతో ఇసుకను తరలిస్తున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఓ కార్మికుడు ఇలా తన ఎడ్లబండిలో ఇసుక తరలిస్తున్నాడు. శనివారం బద్దిపోచమ్మ వీధిలో కనిపించిన ఈ దృశ్యాన్ని 'సాక్షి' క్లిక్ మనిపించింది.

మలుపులు.. ప్రమాదాలకు పిలుపులు



నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్ట్ వద్ద ప్రమాదకరంగా మూలమలుపు



నిమ్మపల్లి - సిరిసిల్ల ప్రధాన రహదారిపై ..

- సూచికలు ఏర్పాటు చేయని అధికారులు
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

కోనరావుపేట: మండలంలోని పలుగ్రామాల్లో మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. సిరిసిల్ల–కోనరావుపేట డబుల్ రోడ్డు కావడంతో తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మూలమలుపుల వద్ద ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

ప్రమాదకరంగా మూలమలుపులు

మండలంలోని కొలనూర్ గ్రామంలో ఉన్న మూలమలుపు వద్ద ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయలేదు. ఈ ప్రాంతంలో గతంలో బోనాలకు చెందిన ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మల్కపేటలో పలుచోట్ల ఉన్న మూలమలుపులు ఉన్నాయి. వీటితో పాటు నిజామాబాద్ క్రాసింగ్, ఎల్లమ్మ టెంపుల్ వద్ద, నిమ్మపల్లి ప్రాజెక్ట్ కట్ట కింద ప్రమాదకరంగా ఉన్నాయి. వేములవాడ నుంచి మరిమడ్లకు వెళ్లే దారిలో మామిడిపల్లి, బావుసాయిపేట, వట్టిమల్ల గ్రామాల శివారులో ఉన్న మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరిగి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నాయి



నిమ్మపల్లితో పాటు పలు గ్రామాల శివారులో మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. రాత్రివేళల్లో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మూలమలుపుల వద్ద ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో సమస్యగా మారింది.

– దొంతరవేని శ్రీనివాస్‌గౌడ్, నిమ్మపల్లి

సూచికబోర్డులు ఏర్పాటు చేయాలి



ప్రమాదకర మూలమలుపుల వద్ద ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయలేదు. వాహనదారులు ప్రమాదా లకు గురవుతున్నారు. మరిమడ్ల నుంచి కోనరావుపేట, సిరిసిల్లకు వెళ్లేప్రధాన రహదారిలో ఆయాగ్రామాల మూలమలుపులు గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

– కుమ్మరి దిలీప్‌కుమార్, మరిమడ్ల

నాటి చెక్‌డ్యాంలతోనే నేడు జలకళ

- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య



సింగారం చెక్‌డ్యాంలో కేసీఆర్, కేటీఆర్ కటౌట్లకు జలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన చెక్‌డ్యాంలతో నేడు జలకళ సంతరించుకుందని, భూగర్భ జలాలు పెరిగి పంటలు పండుతున్నాయని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి పేర్కొన్నారు. మండలంలోని సింగారం శివారు చెక్‌డ్యాంలో నిండుకుండలా ఉన్న నీటిలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ కొటౌట్లకు జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగ చేసిందన్నారు. మానేరువాగు పొడవునా చెక్‌డ్యాంలు నిర్మించుకోగా, వాటిలో నీరు పుష్కలంగా ఉండి పంటలు పండుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేడు చెరువులు, కుంటలను పట్టించుకోకపోవడంతో వేలాది ఎకరాలు బీడు భూములుగా మారుతున్నాయన్నారు. మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు గుల్లపల్లి నర్సింహారెడ్డి, నమిలికొండ శ్రీనివాస్, అందె సుభాష్, కొండ రమేశ్‌గౌడ్, నర్సాగౌడ్, నర్సింలు, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోరింటాకు వేడుక



గోరింటాకు వేడుకలో పాల్గొన్న మహిళలు

వేములవాడ: విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి, దుర్గ వాహిని ఆధ్వర్యంలో శనివారం గోరింటాకు వేడుక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భీమేశ్వర గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు రుద్రోజి స్వరూరూప ప్రారంభించారు. గోరింటాకు విశిష్టతను ఆమె వివరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదక్షుడు చేపూరి అశోక్, జిల్లా కార్యదర్శి విద్యాసాగర్, గడప కిషోర్‌రావు, నాగుల రాములు, గౌరీశెట్టి శ్రీనివాస్, శరత్, ప్రశాంత్ మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
వీర్నపల్లి: మండలంలోని ఆదర్శ పాఠశాలలో గోరింటాకు వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కే.అశోక్, మహిళా ఉపాధ్యాయురాలు అనూష, పావని, స్వాతి, నాగరాణి, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సింహాస్వామికి డీఈగా పదోన్నతి



నర్సింహాస్వామి

వేములవాడ: వేములవాడ మున్సిపల్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న నర్సింహాస్వామికి డీఈగా పదోన్నతి పొంది కరీంనగర్ ప్రజా ఆరోగ్య ఇంజినీరింగ్ విభాగానికి శనివారం బదిలీ అయ్యారు. ఏఈగా ఉద్యోగం పొందిన తర్వాత మొదటి పోస్టింగ్ వేములవాడ మున్సిపాలిటీలో లభించింది. అప్పటి నుంచి తొమ్మిదేళ్ల సేవలందించిన నర్సింహాస్వామి ప్రమోషన్ పొంది బదిలీపై వెళ్లారు.

సమగ్ర వివరాలు అందించాలి

గంభీరావుపేట: శాఖల వారీగా మండలస్థాయి అధికారులు నిర్ణీత అంశాలకు సంబంధించి సమగ్ర వివరాలు అందించాలని ఎంపీడీవో రాజేందర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో భాగంగా అన్ని వివరాలను ఆన్‌లైన్ చేయాల్సి ఉంటుందన్నారు. ఎంపీవో సుధాకర్, మండల వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి, సెస్ ఏఈ ఆనంద్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హ రి ప్రియ, సీహెచ్‌వో రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే సత్యం

బోయినపల్లి: మండలంలోని మాన్వాడ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు కట్ట గోవర్దన్‌తో పాటు సుమారు 20 మంది యువకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే సత్యం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నేడు రేషన్‌కార్డులు పంపిణీ

ముస్తాబాద్: మండలకేంద్రంలోని ఏఎంఆర్ గార్డెన్స్‌లో ఆదివారం రేషన్‌కార్డుల పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ సురేశ్ తెలిపారు. కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా చేతుల మీదుగా అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించనున్నట్లు పేర్కొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన

వేములవాడఅర్బన్: వేములవాడ తహసీల్దార్ కార్యాలయం ముందు పట్టణానికి చెందిన తాళ్లపల్లి అక్షయ్– మమత దంపతులు శనివారం భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము రేషన్ కార్డు కోసం మూడు నెలలుగా ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో విసిగిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

తంగళ్లపల్లి: మండలంలోని సారంపల్లి గ్రామంలో శనివారం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగా రావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

సిరిసిల్ల/గంభీరావుపేట/కోనరావుపేట/బోయినపల్లి/ముస్తాబాద్/చందుర్తి/ఇల్లంతకుంట/వీర్నపల్లి: ఆషాఢ మాసం సందర్భంగా జిల్లాలోని పలు విద్యాసంస్థల్లో బోనాలు పండుగ శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ రీతిలో దుస్తులు ధరించి, బోనాల నెత్తిన ఎత్తుకున్నారు. పోతరాజుల వేషధారణలతో బాలురు నృత్యాలు చేయగా, బాలికలు నెత్తిన బోనాలతో ఆకట్టుకున్నారు. సిరిసిల్ల పట్టణంలోని అశోక్‌నగర్ సెలెస్టియల్ హైస్కూల్‌లో బోనాల వేడుక నిర్వహించారు. విద్యార్థులు అమ్మవారు, పోతరాజుల వేషధారణలతో నృత్యాలు చేస్తూ అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధ కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ ఇందిర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కోనరావుపేటలోని మోడల్ స్కూల్, ధర్మారంలోని రెండో అంగన్‌వాడీ సెంటర్, ముస్తాబాద్ మండలం గూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బోయినపల్లి మండలం మల్లాపూర్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్, చందుర్తి, సనుగుల ప్రాథమిక పాఠశాల, వీర్నపల్లి మండలంలోని పలు పాఠశాలల్లో బోనాల పండుగ నిర్వహించారు. విద్యార్థులు పోతురాజుల వేషధారణలో, విద్యార్థినులు బోనాలతో నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కోనరావుపేట మోడల్ స్కూల్‌లో పోతరాజుల వేషధారణ, బోనాలతో విద్యార్థులు



గంభీరావుపేట : బోనంతో చిన్నారి



బోయినపల్లి: మల్లాపూర్ హైస్కూల్‌లో..



చందుర్తిలో బోనాలు, పోతరాజుల విన్యాసాలతో ఆలయానికి వెళ్తున్న విద్యార్థులు



సిరిసిల్ల: బోనాలతో విద్యార్థినులు



వీర్నపల్లి పాఠశాల విద్యార్థులు ..



ఇల్లంతకుంటలో..



ముస్తాబాద్ : గూడెం ప్రాథమిక పాఠశాలలో..



గంభీరావుపేట: గంభీరావుపేట మండలకేంద్రంలోని వెంకటాద్రి చెరువు కట్ట ముళ్లపొదల చెట్లతో నిండిపోయింది. కనీసం నడవడానికి కూడా వీల్లేకుండా పెరిగిపోయాయి. మార్నింగ్ వాకర్స్ తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వెంటనే చెట్ల పొదలను తొలగించి ఇబ్బంది కలుగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
నర్సింగ్ ఇరిగేషన్ డీఈ : 9490170079

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత



సమావేశమైన బీఆర్‌ఎస్ నాయకులు

ముస్తాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్‌ఎస్ నాయకులు మండలంలోని ఆయాగ్రామాల్లో శనివారం సమావేశాలు నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో వచ్చే రిజర్వేషన్లు, బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పథకాలపై చర్చించారు. మూడురోజుల క్రితం సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సమావేశం నిర్వహించి, స్థానిక సన్నద్ధతపై బీఆర్‌ఎస్ శ్రేణులతో చర్చించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ముస్తాబాద్, తెర్లుమద్ది తదితర గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలపై చర్చించారు. ఎంపీటీసీలుగా, జెడ్పీటీసీ అభ్యర్థిత్వంపై అభిప్రాయాలను సేకరించినట్లు బీఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందన్నారు. సమావేశాల్లో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, జెడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సర్వర్, సంతోష్‌రావు, నల్లనర్సయ్య, భరత్, స్వామి, అన్వర్, నవీన్, ఈసరి కృష్ణ, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

కూలిన కల్వర్టు.. తప్పిన ప్రమాదం



కూలిన కల్వర్టును పరిశీలిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని కిషన్‌దాస్‌పేట నుంచి కోరుట్లపేటకు వెళ్లే దారిలోని కల్వర్టు శనివారం కూలిపోయింది. ఆ సమయంలో కల్వర్టుపై వాహనదారులు, ప్రయాణికులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కూలిన కల్వర్టును బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు పరిశీలించారు. అయితే కల్వర్టు కూలడంపై రెండు పార్టీల నాయకులు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. అప్పట్లో కల్వర్టు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతోనే కూలిపోయిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ ఆరోపించారు. కల్వర్టు కూలిపోవడాన్ని కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేయడం సరికాదని బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అందే సుభాష్, పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, నాయకులు నమిలికొండ శ్రీనివాస్, పర్శరాములు అన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కల్వర్టును బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించిందని అవగాహనలేని ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం కల్వర్టుకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.

'జయశంకర్ విగ్రహ గద్దె కూల్చివేత సరికాదు'

బోయినపల్లి: గంభీరావుపేటలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ గద్దెను అధికారులు కూల్చేయడం సరికాదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ నమాజ్ చెరువు కట్ట శివారులో విగ్రహ ఏర్పాటు పనులకు ఎలాంటి పర్మిషన్లు లేవంటూ ఇరిగేషన్ శాఖ అధికారులు గద్దెను జేసీబీతో నేలమట్టం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రెండు బైక్‌లు ఢీ

ఎల్లారెడ్డిపేట: గొల్లపల్లి శివారులో శనివారం రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలు. గొల్లపల్లికి చెందిన అహ్మద్ ఎల్లారెడ్డిపేట వైపు వస్తూ అగ్రహారం గ్రామానికి చెందిన మునిగేదాసు ప్రభు, అతని అల్లుడు ధనుష్‌లు స్కూటీని వెనుక వచ్చి ఢీకొట్టాడు. అక్కడే ఉన్న బ్లూకోల్ట్స్ కానిస్టేబల్ దిలీప్ క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

బైక్ చోరీ

గంభీరావుపేట: మండలంలోని కోళ్లమద్ది గ్రామానికి చెందిన వేముల శ్రీధర్‌కు చెందిన బైక్ చోరీకి గురైంది. ఇంటి ముందు పార్క్ చేసిన బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. శ్రీధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

ఫొటోగ్రఫీలో డిప్లొమా కోర్సు

- ఆగస్ట్‌లో ఉచిత శిక్షణ



ఫొటోగ్రఫీ శిక్షణ పోస్టర్‌ను ఆవిష్కరించిన మామిడి హరికృష్ణ, ఎంసీ శేఖర్

సిరిసిల్ల: తెలంగాణ భాష, సాంస్కృతికశాఖ, సిగ్మా అకాడమీ ఆఫ్ ఫొటోగ్రఫీ(శాప్) సంయుక్తంగా ఉచితంగా ఫొటోగ్రఫీ డిప్లొమా కోర్సు నిర్వహిస్తున్నట్లు అకాడమీ చైర్మన్ మేర్గు చంద్రశేఖర్(ఎం.సి.శేఖర్) శనివారం తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించే ఆరునెలల(ఆఫ్‌లైన్) ఉచిత ఫొటోగ్రఫీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి ఫొటోగ్రఫీపై ఆసక్తి, అభిరుచి గలవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. భాష, సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ ఫొటోగ్రఫీలో ప్రాథమిక అంశాలు నేర్పిస్తారని, వెడ్డింగ్, ఇండస్ట్రియల్, ఫ్యా షన్, పిక్టోరియల్ షూటింగ్ నైపుణ్యాలు, అధునాతన సాంకేతికతలు, కంపోజిషన్, లైటింగ్, ఫ్రేమ్మింగ్‌లలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు నాలుగు బ్యాచ్‌ల్లో 1,600 మందికి శిక్షణ ఇచ్చామన్నారు. ఆగస్ట్ 5వ తేదీ నుంచి కొత్త బ్యాచ్‌కు శిక్షణ ఉంటుందని హరికృష్ణ వివరించారు. ఆసక్తి గల వారు ఫోన్ నంబర్లు 80080 21075, 70956 92175లలో ఈనెల 31లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలి

ముస్తాబాద్: ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో పూర్తిచేయాలని ఎంపీడీవో లచ్చాలు అన్నారు. మండలంలోని పోతుగల్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో శనివారం మాట్లాడారు. మండలంలో ఇంకా కొందరు ఇందిరమ్మ ఇళ్ల పనులు మొదలు పెట్టలేదని తెలిసిందని, పనులు ప్రారంభించి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి ఆఫర్, సిబ్బంది ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించండి

ఎల్లారెడ్డిపేట: ఉద్యోగ, ఉపాధ్యాయుల జీపీఎఫ్ ఫైనల్, పార్ట్ ఫైనల్, సరెండర్ లీవుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే చెల్లించాలని టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్, బోయన్నగారి నారాయణ కోరారు. మండలంలో శనివారం సభ్యత్వ నమోదు చేపట్టిన సందర్భంగా మాట్లాడారు. పెండింగ్ డీఏలు సైతం చెల్లించాలని కోరారు. యూనియన్ మండలాధ్యక్షుడు గుగులోత్ రమేశ్‌నాయక్, సిరిసిల్ల మండలాధ్యక్షుడు పోతుగంటి రమేశ్, మూడ భరత్ పాల్గొన్నారు.